

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ

- పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

-వేములవాడ డి ఎస్పీ శ్రీనివాసులు

2


# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

సోమవారం 14 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:08




## వాల్గొండ తీరాన రెచ్చిపోతున్న

# ఇసుక మాఫియా..

## - పంట పొలాల బాటే అక్రమ రవాణాకు అడ్డా!

మల్లాపూర్: 13 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మండలంలోని వాల్గొండ గోదావరి పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. రేయింబవళ్లు అనే తేడా లేకుండా అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కుతూ నిత్యం పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో ఇసుకను కొల్లగొడుతున్నారు.ప్రధాన రహదారుల గుండా వెళ్తే పోలీసులు, రెవెన్యూ అధికారుల తనిఖీల్లో పట్టుబడతామనే భయంతో ఇసుక మాఫియా పంట పొలాల పక్కనున్న దారులను ఎంచుకుంది. ఇసుక ట్రాక్టర్లు నిరంతరం వ్యవసాయ బాటల గుండా రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్లు పూర్తిగా గుంతలమయమై ధ్వంసమవుతున్నాయి. అంతేకాకుండా, వాహనాల రాకపోకల వల్ల లేచే దుమ్మూధూళితో పక్కనే ఉన్న పంటలు పాడైపోయి దిగుబడి తగ్గుతోందని, పలుచోట్ల పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు.

మిగతా 2 లో



## కరెంటు కోతలతో

# ఇబ్బందులు పడుతున్నా రైతులు

## - విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

మల్లాపూర్: 13సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

గ్రామంలో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న అప్రకటిత విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలకు నిరసనగా మల్లాపూర్ గ్రామ రైతులు రోడ్డెక్కారు. పంట పొలాలకు కీలకమైన పొట్ట దశలో ఉన్న పొలాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయిఅంటూ గ్రామ రైతులంతా ఏకమై స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా గ్రామ రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించడంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

మిగతా 2 లో


# వినాయక నవరోత్రోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**మేడిపల్లి, సెప్టెంబర్ 13ప్రజా జ్యోతి**

మేడిపల్లి మండల కేంద్రంలోని పోచమ్మవాడ ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక నవరోత్రోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం ఆవిష్కరించారు. పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక నవరోత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆదర్శ యూత్ సభ్యులు, యువకులు, పోచమ్మవాడ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వాల్గొండ తీరాన రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..



మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ దారుల మీదుగా వచ్చి చివరకు ప్రధాన రహదారులపైకే చేరుతున్నప్పటికీ, అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్షం వల్లే అక్రమార్కులు ఏమాత్రం భయం లేకుండా దందా కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు.తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వాల్గొండ గోదావరి తీరంలో సాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని, పంట పొలాలకు నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్నా రైతులు

మొదటిపేజీ తరువాయి



కీలకమైన సమయంలో గంటల తరబడి కరెంట్ సరఫరా నిలిపివేస్తుండటంతో బోర్లు, బావుల నుంచి నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోతలతో పాటు తీవ్రమైన లోవోల్టేజీ కారణంగా పంపుసెట్ల మోటార్లు తరచూ కాలిపోతూ తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరిశ్రమలకు నిరంతరం.. మాకొచ్చేసరికి కోతలా?

పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ ఇస్తూ, ఆహారాన్ని అందించే రైతాంగానికి మాత్రం గంటల తరబడి కోతలు విధించడం పక్షపాతమేనని మండిపడ్డారు.పరిశ్రమలతో పాటు సమానంగా వ్యవసాయ రంగానికి కూడా నిర్ణీత వేళల్లో అంతరాయం లేని నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని స్పష్టం చేశారు.ఎల్ నినో కారణంగా ఏర్పడిన విద్యుత్ కొరతను అర్థం చేసుకుంటున్నామని, తమకు 24 గంటల విద్యుత్ ఇవ్వలేకపోయినా.. కనీసం పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు, రాత్రి సమయంలో మరో 4 గంటలు అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రైతుల వినతిపత్రం స్వీకరించిన విద్యుత్ శాఖ ఏఈ సానుకూలంగా స్పందించారు. రైతుల పరిస్థితిని ఉన్నతాధికారులైన ఏడీ దృష్టికి తీసుకెళ్లి, వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో రైతులు దర్నా విరమించారు

# యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ



మొదటిపేజీ తరువాయి

**వేములవాడ,సెప్టెంబర్,13:ప్రజాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ చేయటం జరిగింది అని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వేములవాడ డి ఎస్పీ శ్రీనివాసులు, వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్ ఈ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా ప్రతిమలు అందించారు.ఈ సందర్భంగా డి ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి అని నీరు ప్రతీ ప్రాణికి అత్యంత ఆవశ్యకం అని ప్లాస్టర్ అఫ్ పారిస్ వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుంది అని,గత కొన్ని సంవత్సరాలు గా మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంచటం జరుగుతుంది అని ఇటీవల ప్రజలకు అవగాహన పెరగడంతో క్రమంగా మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్టించేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు అని పర్యావరనాన్ని రక్షించే దిశగా యువ ఫౌండేషన్ ప్రయత్నం గొప్పది కొనియాడారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ళుగా ఉచితంగానే మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నాము అని,పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతీ ఒక్కరి భాద్యత అని భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ఇప్పటి నుండి పిల్లలకు కాలుష్యం మీద అవగాహన కల్పించాలని, ప్రజలు వినాయక నవరాత్రులను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రకృతి ప్రకాష్, యువ ఫౌండేషన్ సభ్యులు దూలం రామ్ కుమార్,సాయి,రాహుల్, మరియు భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మైవేములవాడట్రస్ట్ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్

## - ఆదివారంరోజున150 మంది భక్తులుకు అన్నదానం





**వేములవాడ,సెప్టెంబర్,13:ప్రజాజ్యోతి.**

మైవేములవాడచారిటబుల్ ట్రస్ట్ దాతల సహకారంతో గత ఆరు సంవత్సరాలుగా వేముల వాడలోని ప్రధాన కూడలిలో భక్తులకు గంగ మట్టి ప్రతిమలు అందజేయడం జరిగిందని భక్తి తో చేసే ఇలాంటి కార్యక్రమానికి సహకారం అందించిన దాతలు అందరికీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు సభ్యులకు ట్రస్టు నిర్వాహకులు మహేష్ కృతజ్ఞ తలు తెలియజేశారుట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం మన బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసిన గణేశుని ప్రతిమలు వాడకుండా మట్టితో చేసిన గణపతులన్నీ పూజించాలని అంతే కాకుండా ప్రతి ఒక్కరూ తమ విధిగా ఒక మొక్క నాటాలని దీనివల్ల మనకు సమృద్ధిగా వర్షాలు పడే అవకాశాలు ఉంటాయని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు.లిబీమేశ్వర ఆలయం వద్ద 150భక్తులుకు ప్రతాప ఉమేష్ శర్మ వాణిదంపతులుఅన్నదానంచేశారులిఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ నాగుల చంద్రశేఖర్ చల్ల సత్తయ్య గౌండ ప్రసాద్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ వొద్యాల వేణు డాక్టర్ రవీందర్ గొంగళ్ళ రవికుమార్ నక్క వేణు పాత సంతోష్ నంది సాయికుమార్ మామిడిపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

# గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి-వేములవాడ డి ఎస్పీ శ్రీనివాసులు

**వేములవాడ,సెప్టెంబర్,13:ప్రజాజ్యోతి.**

గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వేములవాడ డి ఎస్పీ శ్రీనివాసులు సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసు, విద్యుత్, ఫైర్ శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

వేములవాడ పట్టణంలోని మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో వేములవాడ రూరల్ పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యుల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**మండప నిర్వాహకులకు ఈ క్రింది సూచనలు తెలిపారు.**

1. భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.
2. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.3. మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత శాఖల అనుమతి, విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి.4. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 5. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి.
6. గణేష్ మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.
7. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
8. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, టఱతీవ వ౯ఱఅస్త్రబఱంష్ట్రవతీ డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి.
9. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను



నియమించాలి.10. మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.11. విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి12. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 13. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం.14. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం.15. మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 112, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.16. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది.17. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.18. మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.19. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున మరియు నిమజ్జనం రోజున నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ



ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి.20. గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు.21. శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లోగన్స్ చేయకూడదు. 22. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం.23. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రుమర్స్, వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 112 కి సమాచారం అందించాలి.24. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ గణేష్ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.25. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదేవిధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలి.26. మద్యం సేవించి శోభాయాత్రలో ఎట్టి పరిస్థితిలో పాల్గొనరాదు. 27. గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి.28. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా మనవి.అనంతరం విద్యుత్ శాఖ ఏఈ స్రవంతి మాట్లాడుతూ కరెంటు విషయం లో జాగ్రత్త లు పాటించాలి అని కరెంటు వైర్లు తగలకుండా మండపాలు వేసుకోవాలి అని, చిన్నపిల్లలకు అందకుండా చూసుకోవాలి అని విద్యుత్ శాఖ కి సంబందించిన అన్ని నియమ నిబంధనలు పాటించాలి అని తెలిపారు.ఈ సమావేశంలో వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై ప్రశాంత్ రెడ్డి , ఫైర్ సిబ్బంది తదితర అధికారులు మండల గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

## - మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

## - పెద్దపల్లిలో ధన్వి న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభం

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి:**

ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య సూచించారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి ప్రాంతంలో ధన్వి న్యూట్రిషన్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో అధిక బరువు, ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. వీటి నియంత్రణకు సమతుల్య ఆహారం, సరైన పోషకాహారం, క్రమబద్ధమైన జీవనశైలి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించేందుకు ధన్వి న్యూట్రిషన్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, పోషకాహారంపై నిపుణుల సలహాలు తీసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని అన్నారు. ధన్వి న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలకు ఉచిత బీఎమ్ఐ చెకప్, బరువు పరిశీలన నిర్వహించారు. సమతుల్య ఆహారం, పోషకాహార ప్రాధాన్యత, ఆరోగ్యకరమైన జీవనశైలిపై



అవగాహన కల్పించారు. వ్యక్తిగత ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా పోషకాహార సలహాలు అందించారు. కేంద్రం నిర్వాహకులు సీనియర్ వెల్ నెస్ కోచ్ డీ సౌజన్యరవీందర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యక్తిగత ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా పోషకాహార మార్గదర్శకత్వం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పూదరి అనుష మహేందర్, అక్కెపల్లి క్రాంతికుమార్, పూదరి చంద్రశేఖర్, రత్నం, ఈర్ల సురేందర్, తోట శంకర్, పలువురు స్థానికులు, వెల్నెస్ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

**చొప్పదండి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మున్సిపాలిటీ 13వ వార్డులో ఉంటున్న మంద సురేష్( 35) అనారోగ్యంతో మృతిచెందగా రామకృష్ణ సేవా సమితి సభ్యుడు దూస రవి అంత్యక్రియల కోసం రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. కొల్లూరు ఆనందం మరో రు.5000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కొక్కుల కనకయ్య, కొల్లూరు ఆనందం, పడకంటి కృష్ణ పాల్గొన్నారు.



# గొల్లపల్లి పాలకవర్గం రోడ్డు మరమ్మతులు

## గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ రోడ్డులో ప్రధాన రహదారి చిన్న వర్షపు నీటికి బురదమయం అవుతుందని ఎన్నిసార్లు ఆర్ అండ్ బి అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని చివరకు గొల్లపల్లి గ్రామ సర్పంచి మరియు గ్రామ పాలకవర్గం కలిసి ఈరోజు టిప్పర్ డస్టర్ను తెప్పించి తన తాత్కాలిక మరవతలను నిర్వహించా మని ఇకనైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమత్తులు చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.



# మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కి ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం రోజు నూతనంగా ఎన్నికైన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అనిర్వహించి బుగ్గ కృష్ణమూర్తికి తిరుపతి గౌడ్ మరియు పెంటం శ్రీనివాసుల ను ఎల్లారెడ్డిపేట మండల గౌడ సంఘం అధ్యక్షుడు గంటా కార్తీక్ గౌడ్ ఆత్మీయ సన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.




# రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు కొండ

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపెల్లి చెందిన సర్పంచ్ కొండా రమేష్ గౌడ్ ను రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు సంఘం అధ్యక్షుడు సిహెచ్ వెంకటేష్ యాదవ్ తెలిపారు .ఈ సందర్భంగా కొండ రమేష్ మాట్లాడుతూ సర్పంచ్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.



# జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజ్ కుమార్ కు ఆత్మీయ సన్మానం

## - కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డి....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి**



ఎల్లారెడ్డిపేట మండల జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజ్ కుమార్ ను ఎన్నికైన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి ఆదివారం రోజు ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు.

# విద్యుత్ షాక్ తో బర్రె మృతి... బాధిత కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలని కోరిన గ్రామ సర్పంచ్

ఇల్లంతకుంట సెప్టెంబర్13(ప్రజాజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామములో ఆదివారం రోజు కోదాని బాలయ్య బర్రె కరెంట్ పోల్ సింగిల్ పేజ్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులు సంఘట స్థలానికి వచ్చి రోదించిన ఘటన అందరిని కలచి వేసింది సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామ సర్పంచ్ బాధిత కుటుంబాన్నీ ఓదార్చి విద్యుత్ శాఖ అధికారుల తో మాట్లాడి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే అస్యూరెన్స్ బాధిత కుటుంబనికి ఇవ్వలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం నుండి వచ్చే అస్యూరెన్స్ బాధిత కుటుంబనికి ఇప్పించడం జరుగుతుంది తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ కథా మల్లేశం కుటుంబ సభ్యుల తో మాట్లాడుతూ మీకు ప్రభుత్వం నుంచి వచ్చే అస్యూరెన్స్ నష్ట పరిహారం ఇస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారని అన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

పెద్దపల్లి ప్రతినిధి 13 సెప్టెంబర్ 2026 ప్రజా జ్యోతి:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను అందజేసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రసాయన విగ్రహాలకు దూరంగా ఉండాలి ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రసాయనాలతో తయారైన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని, మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగుల్ల మల్లయ్య, కౌన్సిలర్లు, కమిషనర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాల రైతు దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

సుల్తానాబాద్, సెప్టెంబర్ 13 (పజా జ్యోతి):

మండలంలోని ఐతరాజుపల్లికి చెందిన పాల ఉత్పత్తిదారుడు ఈర్ల శంకరయ్య ఆదివారం మృతి చెందారు. కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుడిగా ఆయనకు గుర్తింపు కార్డు ఉండడంతో దహన సంస్కారాల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీకొండ భూమేష్, ఉపసర్పంచ్ దాసరి మధుసూదన్‌రెడ్డి, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు కల్వల సంపత్, సెక్రటరీ తిప్పారపు అనిల్, సూపర్‌వైజర్ దుర్గప్రసాద్, గాదాసు నర్సయ్య, తొంటి సదయ్య, ఈర్ల మల్లయ్య, ఈర్ల సంపత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 72వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీసీ సంఘం నాయకులు తెలంగాణ చౌక్ లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ లు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అశాజ్యోతి ఆర్ కృష్ణయ్య గత 50 సంవత్సరాలనుండి దేశవ్యాప్తంగా బీసీ వర్గాల హక్కులు, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం మరియు సామాజిక న్యాయం కోసం ఆర్. కృష్ణయ్య చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. బీసీలకు న్యాయమైన వాటా, సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన సాగిస్తున్న ఉద్యమం ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.బీసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగేందుకు, రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో మరింత బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఆర్. కృష్ణయ్య ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని, బీసీ



సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చిగుర్ల శ్రీనివాస్, గుంటి స్వరూప, ఉమామహేశ్వర్,గున్నాల కన్నంబా,నల్లగొని శ్రీనివాస్,పెద్ది శ్రీనివాస్,నరాల శ్రీకాంత్, కొలనూర్ భార్గవ్, బుర్ర లీల, సుమ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు పకడ్బందీ భద్రత

- నిమజ్జన ఘాట్ల వద్ద పటిష్ట బందోబస్తు
- క్రేన్లు, గజ ఈతగాళ్లు సిద్ధం- వదంతులు,రెచ్చగొట్టే పోస్టులపై ఉక్కుపాదం.
- సీపీ గౌష్ ఆలం హెచ్చరిక

కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై అధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించిన సీపీ పలు కీలక సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,వాలంటీర్లు 24 గంటలూ అందుబాటులో ఉండి పోలీసులకు సహకరించాలని సూచించారు. మండపాల వద్ద పోలీస్,ఫైర్,విద్యుత్ శాఖల అత్యవసర ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని పేర్కొన్నారు. మానకొండూరు, కొత్తపల్లి, చింతకుంట తదితర ప్రధాన నిమజ్జన ఘాట్ల వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు భారీ క్రేన్లు,విద్యుత్ దీపాలు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతున్నట్లు సీపీ వెల్లడించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు రూట్‌మ్యాప్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు.ఊరేగింపు మార్గాల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లు, చెట్ల కొమ్మలను సంబంధిత శాఖల సమన్వయంతో తొలగించినట్లు తెలిపారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు,వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని



హెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

# ముదిరాజులను బీసీ-ఏలో చేర్చాలని వేములవాడలో భారీ మహార్యాలీ

## - కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలి: పిట్టల భూమేష్

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసిన ముదిరాజ్, మత్స్యకార నాయకులు







**వేములవాడ,సెప్టెంబర్,13:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం లో తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ముదిరాజ్, మత్స్యకార సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం భారీ మహార్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శన బద్దిపోచమ్మ ఆలయం ముందు వరకు ఘనంగా సాగింది. వేలాది మంది వృత్తిదారులు తరలిరావడంతో నియోజకవర్గ కేంద్రం ముదిరాజ్ సంఘాల నినాదాలతో హోరెత్తింది. ర్యాలీలో మత్స్యకారుల ఆటపాటలు, ముదిరాజుల ప్రత్యేక సాంస్కృతిక వేషధారణలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ముదిరాజులు, మత్స్యకారుల విన్నపాలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేరుగా సానుకూలంగా స్పందించి వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పిట్టల భూమేష్ మాట్లాడుతూ తరతరాలుగా సైనికులుగా, దేశ రక్షకులుగా ఘనమైన చారిత్రక నేపథ్యం ఉన్న ముదిరాజులు, మత్స్యకారులు నేడు రాజకీయ, సామాజిక సాధికారత లేక తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏకి మారుస్తామని ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ 'డి' లో ఉన్న 7 శాతం రిజర్వేషన్‌ను 15 శాతానికి పెంచి ముదిరాజులను బీసీ 'ఏ' లో చేర్చడంతో పాటు చట్టసభలు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. అలాగే 50 ఏళ్లు దాటిన ముదిరాజ్, మత్స్యకార వృత్తిదారులందరికీ నెలకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని, రాష్ట్రంలోని రిజర్వాయర్లను మత్స్య కార్పొరేషన్ పరిధిలోకి తెచ్చి, ప్రతి చెరువులో కల్తీ లేని చేపలు, రొయ్యల పిల్లలను ఉచితంగా విడుదల చేయాలని కోరారు. వేములవాడలో ముదిరాజ్ భవన నిర్మాణం కోసం 5 ఎకరాల స్థలంతో పాటు రూ.10 కోట్ల నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ముదిరాజ్ సంఘాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సారుగు నరేష్, రేగుల మల్లికార్జున్, రేగుల రాజకుమార్, పంబల దేవరాజు, తునికి నరేష్, పెంద్యాల శంకర్, తునికి నరసయ్య, యమ తిరుపతి, రేగుల నారాయణ, బండ్ల సత్యం, చిగురు నరేష్, పండుగ రమేష్, రేగుల రాజేశం, పెంద్యాల తిరుపతి, రెడ్డివేణి పర్శరాము, కంకణాల శేఖర్, పండుగ స్వామి, పిట్టల విటల్, తునికి మల్లయ్య, పిట్టల వెంకటేశం, ఏంబరి దేవరాజు, తుపాకుల రవి, రణవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డోల్ల చప్పుళ్లతో దద్దరిల్లిన కోనరావుపేట -

## - ఆర్ఆర్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడికి ఘన స్వాగతం

**కోనరావుపేట,సెప్టెంబర్.13(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వినాయకుడి రాకతో మండల కేంద్రం భక్తి శోభతో కళకళలాడింది. మండల కేంద్రానికి చెందిన ఆర్ఆర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో నూతన వినాయక విగ్రహాన్ని తీసుకువచ్చారు. సంప్రదాయ ఒగ్గు కళాకారుల డోలు చప్పుళ్లు, తాళాల వాయిద్యాలతో మండల కేంద్రం మార్మోగిపోయింది. యువకుల కేరింతలు, డ్యాన్సులు, భక్తుల గణపతి నినాదాలతో గ్రామ పురవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఒగ్గు కళాకారుల విన్యాసాలు, యువకుల ఉత్సాహభరిత నృత్యాలతో గ్రామమంతా పండగ వాతావరణం నెలకొంది. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య గణపతి విగ్రహాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో మండపంలో ఈరోజు ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# పురగిరి క్షత్రియ పెరుక సంఘం అధ్యక్షుడిగా మీస రాజు

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో పురగిరి క్షత్రియ పెరుక సంఘం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా మీస రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దుండే మోహన్, జనరల్ సెక్రటరీగా అర్సం సిద్దు ప్రకాష్, క్యాషియర్‌గా మదన రాజకుమార్, మీడియా రిప్రజెంటేటివ్‌గా దుండే వీరశేఖర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మీస రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సమష్టి సహకారంతో సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుక సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కష్టకాలంలో కుటుంబానికి అండగా మిత్రబృందం

## - రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):**

మండలానికి చెందిన సోమిడి మదనమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఆమె కుమార్తె కోమల 2003 పదో తరగతి మిత్రబృందం సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబం కష్టకాలంలో ఉందని తెలుసుకున్న మిత్రబృందం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మిత్రబృందం తరఫున రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మిత్రబృందం సభ్యులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కష్ట సమయంలో తమ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన 2003 పదో తరగతి మిత్రబృందం సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# పచ్చని పొలాల నడుమ కొండపై అద్భుతం

## - మల్కపేటలో దాత నిర్మించిన సీతారామాలయం






**కోనరావుపేట, సెప్టెంబర్.13 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామం ఆధ్యాత్మిక శోభతో వెలుగొందుతోంది. గ్రామ శివార్లలోని కొండపై పచ్చని పంట పొలాల నడుమ అద్భుతంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

**గుడి కట్టించింది.. బడి కట్టించింది.. ఆయనే!**

ఈ ఆలయ నిర్మాణం వెనుక ఒక గొప్ప మనసున్న దాత ఉన్నారు. మల్కపేట గ్రామానికి చెందిన లిశ్రీ చల్మెడ లక్ష్మీనరసింహా రావు , తన స్వగ్రామంపై ఉన్న ప్రేమతో, భక్తి భావంతో ఈ రామాలయాన్ని సొంత ఖర్చులతో నిర్మించారు. అంతేకాదు, గ్రామంలో విద్యాభివృద్ధికి తోడ్పడేలా బడిని కూడా నిర్మించి ఇచ్చి గ్రామస్తుల మనసుల్లో చెరగని స్థానాన్ని సంపాదించు కున్నారు.

**పల్లె ప్రేమకు నిదర్శనం:**




పల్లెల్లో పుట్టి పెరిగి, ఆర్థికంగా ఎదిగిన తర్వాత తమ స్వగ్రా మాన్ని మర్చిపోకుండా, తిరిగి గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక, విద్యా సేవకు తోడ్పడటం నేటి తరానికి ఆదర్శం. చల్మెడ లక్ష్మీనరసింహా రావు సేవా నిరతి మల్కపేట గ్రామానికే కాదు, వేములవాడ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రవాసులకు స్ఫూర్తిదాయకం.కొండపై నుంచి చూస్తే చుట్టూ పచ్చని పంట పొలాలు, ప్రకృతి అందాల మధ్య కొలువైన సీతారాములు భక్తులకు కనువిందు చేస్తున్నారు. ప్రతి రోజూ భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ ఆలయం మల్కపేట గ్రామానికి ఒక ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మారుతుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# భీమారానికి డెడ్‌బాడీ ఫ్రీజర్ అందజేత

**భీమారం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**

దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి అధ్యక్షుడు చిలువేరి రవి డేవిడ్ ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రానికి డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 150కుపైగా సేవా కార్యక్రమాలు నిర్వహించామని, సభ్యులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకుని సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. దుబాయ్‌లో ఇబ్బందులు ఎదుర్కొనే కార్మికులకు సమితి అండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి సంజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సర్పంచ్‌లు మకిలీ దాసు, బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచ్ పరమేశ్వర్, మాజీ సర్పంచ్‌లు ఉత్కం శంకర్ గౌడ్, అంగడి ఆనంద్, ఎంపీటీసీ అర్జున్, సీహెచ్. రఘు, రాఘవ రెడ్డి, డా. కొంతం జాషువ, మోహన్ రెడ్డి, నేరేళ్ల శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.




# కన్నాలలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

**మంథని, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)::**

మంథని మండలం కన్నాల గ్రామంలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆదివారం సర్టిఫికెట్లను సర్పంచ్ గుడిసె గట్టయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గత రెండు నెలల క్రితం కన్నాల గ్రామంలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయగా 30 మంది మహిళలు శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళాలకు సంస్థ జారీ చేసిన సర్టిఫికెట్ల ను గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలీఫ్ సంస్థ ట్రేనర్ రజిత, వార్డు సభ్యులు వంగల కీర్తన, కావటి రజిత, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అల్లర్లు సృష్టిస్తే చట్టరీత్య కఠిన చర్యలు

## - ఎస్సై సుధాకర్

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో .ఎలాంటి సంఘటనలకు పాల్పడిన. చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని. ఎస్సై సుధాకర్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లో. ఆదివారం రోజున పాత నేరస్తుల కు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. హెడ్ కానిస్టేబుల్ సంపత్ .ఆనంద్. పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# ఉద్యోగులకు శుభవార్త హెల్త్ స్కీమ్‌లో ....అశ్విని హాస్పిటల్‌కు ఎంపిక

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:**

మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ ఉద్యోగుల హెల్త్ స్కీమ్ (చీజుబా)లో జిల్లాస్థాయిలో ఎంపిక కావడంతో మండల ఉద్యోగులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జి. సత్యనారాయణ స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కదిరె శ్రీనివాస్, ఎలగందుల దేవరాజు, మైదం శెట్టి మల్లికార్జున్, లింగాల రాజు, బాధ గోపి, కాంభోజ సతీష్, కదిరె రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# కిష్టంపేట గ్రామంలో విద్యుత్ మోటార్ల కాపర్ వైర్ల దొంగతనం

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో మానేరు నది వద్ద గల. వరి పొలాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసుకున్న. వ్యవసాయ మోటార్లకు గల. కాపర్ వైర్లను. రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. ఒక్కొక్క మోటార్కు గల కాపరు వైర్ ధర 3 వేల నుండి 5వేల విలువచేసే వైరు ఉంటుంది. లక్షల రూపాయల విలువచేసే కాపరు వైరు ఎత్తుకెళ్లినట్లు రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు. దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని. మరోసారి ఇలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని. ఆ గ్రామ రై తులు కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ప్రతిష్ట

**రాయికల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు పర్యావరణ పరిరక్షణ హితం కావాలని ఆకాంక్షిస్తూ రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త అయిండ్లని కృష్ణారెడ్డి మట్టి గణపతులను గ్రామంలో వితరణ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల చెరువులు,కుంటలు కలుషితమవుతున్నాయని దీనితో పరిసరాలు, పంట పొలాలు కలుషితమై ప్రజలకు అనారోగ్యాలను గురి చేస్తున్నాయని, దీనిని అరికట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని ఉద్దేశ్యంతో తాను ఈ కార్యక్రమం చేపట్టినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వాసరి రవి,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వార్డు సభ్యులు విష్ణు, తిరుపతి రెడ్డి,నాయకులు బీమారెడ్డి,అయిండ్లని రాజు, ఎనుగంటి రాజు, సుకిత్,మల్లారెడ్డి,రాజేందర్,మహేందర్,బాలల సంక్షేమ సంఘం సభ్యులు మేదాంశ్ రెడ్డి,హిమాన్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

- యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్...

**రాయికల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్ చేసారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో పట్టణ యాదవ సంఘ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా యస్.సి, యస్టీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించినట్లుగానే యాదవులకు, బిసిలకు రిజర్వేషన్ లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. రాజ్యాధికారం ద్వారానే బిసిల, యాదవుల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. దేశరక్షణ జాతీయ భావన కలిగి ఉండాలని, ఇవి బాగున్నప్పుడే మిగతావన్ని కాపాడుతాయని అన్నారు. దేశం ధర్మం బాగాలేనప్పుడు ఏ కులం ఎవరికి కాపాడలేవని అన్నారు. అలాగే యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు, యాదవ ఉద్యోగులకు కూడా పదోన్నతులలో రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాశవేని రాజేష్ యాదవ్, గన్నవేణి మహేష్ యాదవ్, కాశవేని హర్షిత్ యాదవ్, జక్కుల రాజేష్ యాదవ్, ఎల్లంల తిరుపతి యాదవ్, ఆసరి బన్ని యాదవ్, దానవేణి మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం

**రాయికల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

భక్తుల ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో రాయికల్ పట్టణ హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ తన సొంత నిధులతో ఆలయానికి భజన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. భజన కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావన, భక్తి, ఐక్యత మరింత పెంపొందుతుందని తెలిపారు. సొంత నిధులతో భజన సామాగ్రి అందించిన ఆలయ చైర్మన్‌ను ఆలయ అర్చకులు,పాలకవర్గ సభ్యులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్ శర్మ,శ్రీ వీరాంజనేయ భజన మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్,ఆర్గనైజర్ అందె శంకర్,శ్రీరాముల లక్ష్మీనారాయణ,జోగ గంగారాజం,సదుల అశోక్, కల్లెడ ధర్మపురి,సామల్ల సతీష్,తన్నీరు వంశీ, వడ్లకొండ గంగాధర్,ఎలిగేటి రమేష్,సుతారి కిషన్, రాజేందర్,కాకర లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై కల్పిత పుస్తకం రాసిన. హమారా ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి

## పోలీస్ స్టేషన్లో పలు సంఘాల ఫిర్యాదు.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ .కల్పిత నాయకుడని పుస్తకం రాయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ. ఆదివారం రోజున. పలు సంఘాల నాయకులు ఎస్సై సుధాకర్ కు ఫిర్యాదు చేశారు. ఆ పుస్తకాన్ని విడుదల చేయడానికి నిలిపివేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు. సమాచార హక్కు చట్టం నాయకు లు. తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ జగన్‌కు ఘన నివాళి,

**ఎండపల్లి, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి,**


మండలంలోని గుల్లకోట గ్రామంలో మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ ఆకాల మరణం పట్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ వార్డు సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. 2013లో జగన్ సర్పంచ్‌గా ఉన్న సమయంలో తాను ఉప సర్పంచ్‌గా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. గ్రామాభివృద్ధికి జగన్ చేసిన సేవలు మరువలేనివన్నారు. సుమారు 25 ఏళ్లపాటు ఆర్ఎంపీగా, వార్డు సభ్యుడిగా, సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు సేవలందించారని తెలిపారు. వైద్య సేవలను ప్రతి ఇంటికీ అందించడంతోపాటు పేదలకు తనవంతు ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జగన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.




# పెద్దరాతుపల్లిలో సీసీ కెమెరాల దొంగతనం

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామంలో. నేరాల నియంత్రణకు. స్తంభాల కు బిగించిన మూడు సీసీ కెమెరాలను. ఇటీవల దొంగలు. దొంగిలించారు. ఇది ఇసుక. మట్టి. మాఫియా కు చెందిన వారే ఈ పని చేసి ఉంటారని పలువురు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు. ప్రజాప్రతినిధులు .చర్య తీసుకుని. సీసీ కెమెరాలను అపహరించిన .దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని. గ్రామస్తులు కోరుతున్నారు.



# గోదావరి వంతెన నిర్మాణ పనుల్ల వద్ద రూ. 30 వేల స్టీల్ రాడ్లు చోరీ

**మంథని, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం పోతారం శివారులో గోదావరినది బ్రిడ్జి నిర్మాణం పనులకు ఉపయోగించే రూ. 30స్టీల్ రాడ్లు చూరికి చోరీకి గురైనట్లు మంథని ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. ఎస్ఐ సందీప్ కుమార్ కథను ప్రకారం పోతారం శివారులోని గోదావరి నదిపై చేపట్టిన వంతెన నిర్మాణ పనుల కోసం తెచ్చిన సుమారు ఐదు క్వింటాళ్ల స్టీల్ రాడ్లు అదృశ్యమైనట్లు బుర్ర శ్రీనివాస్ సమాచారం అందించాడన్నారు. ఆ సామాగ్రి కనిపించడం లేదని ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సైట్ భద్రతా సిబ్బంది ఆయనకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే అక్కడికి చేరుకున్న ఆయన, రాడ్లు చోరీకి గురైనట్లు గుర్తించి తమకు సమాచారం అందించాడన్నారు అదృశ్యమైన స్టీల్ విలువ సుమారు రూ. 30 వేలు ఉంటుందని,ఈ చోరీలో అనిల్ అనే స్థానిక వ్యక్తి ప్రమేయం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని శ్రీనివాస్ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తగిన చర్యలు తీసుకుని, ఆ సామాగ్రిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని శ్రీనివాస్ కోరినట్లు తెలిపారు.